# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 114 క్రిష్ణా, సోమవారం 19 - 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## గాది రోజున మరో ఐదు లక్షల గృహప్రవేశాలు



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు శుభవార్త వినిపించారు. ఏపీ ప్రజలకు ఉగాది కానుక ప్రకటించారు. టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం, దివంగత ఎన్టీఆర్? వర్ధంతి సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు.. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు.. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు. ఆస్తిలో మహిళలకు సగం వాటా వంటివి ఎన్టీఆర్ తెచ్చిన సంస్కరణలేనని అన్నారు. రాజకీయాల్లో చదువుకున్న వారికి ప్రాధాన్యం ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. తిరుమలలో అన్నదానం ప్రవేశపెట్టింది ఎన్టీఆరేనని.. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే తాము అన్నక్యాంటీన్లు తెచ్చినట్లు చంద్రబాబు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే మరో 700 అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఉగాది పండుగ సందర్భంగా మరో ఐదు లక్షల గృహప్రవేశాలు ఉంటాయని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నచవతీతీచ్చమన్నారు. అలాగే దేశానికి వచ్చిన 25 శాతం పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మరోవైపు రాష్ట్రంలో కొంతమంది రాజకీయ పార్టీల ముసుగులో రౌడీయిజం చేస్తున్నారన్న చంద్రబాబు.. అలాంటి వారిని చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మరోవైపు ఐదేళ్ల కాలంలో పేదలకు 15 లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందరికీ ఇల్లు అనే ఉద్దేశంతో చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి మూడు నెలలకూ ఒకసారి నిర్మాణం పూర్తి అయిన ఇళ్లల్లో.. గృహ ప్రవేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. మరోవైపు ఇప్పటి వరకూ ఏపీ ప్రభుత్వం మూడు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసింది. ఐదేళ్లలో 15 లక్షల మందికి ఇళ్లు పంపిణీ చేసే లక్ష్యంలో భాగంగా.. ఉగాదికి మరో 5 లక్షల గృహప్రవేశాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఇళ్ల నిర్మాణ ప్రక్రియను కూడా అధికారులు వేగవంతం చేశారు.

## ప్రతిపక్షంలోకి వెళ్లడానికి సిద్ధంగా లేము.



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్?కి భారతరత్న పురస్కారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తెలుగు జాతి అభ్యున్నతి కోసం ఎన్టీఆర్? పనిచేశారని.. ఆయన అత్యున్నత పురస్కారం దక్కాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఎన్టీర్ పాలనలో బడుగులు, మహిళల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చంద్రబాబు తెలిపారు. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్? స్థాపించారని అన్నారు సీఎం చంద్రబాబు. ఎన్టీఆర్? వర్ధంతి సందర్భంగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలోని ఆయన విగ్రహానికి చంద్రబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్? పాలనలో బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు అమలయ్యాయని చంద్రబాబు గుర్తు చేశారు.మహిళలకు ఆస్తిలో సగం వాటా కల్పించిన ఘనత కూడా ఎన్టీఆర్?కే దక్కుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. కి భారతరత్న పురస్కారం తెలుగు ప్రజల ఆకాంక్ష అని కచ్చితంగా భారతరత్న కోసం అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామని చంద్రబాబు వివరించారు.మళ్లీ ప్రతిపక్షంలోకి వెళ్లడానికి సిద్ధంగా లేదని, తాను అధికారంలో కొనసాగి ఉంటే అభ్భృద్ధిలో ఏపీ ఎంతో ముందుకు వెళ్లేదని చంద్రబాబు పేర్కొన్నారు. కొంతమంది రాజకీయ పార్టీల ముసుగులో రౌడీయిజం చేస్తున్నారని.. రాష్ట్రంలో రౌడీయిజం చేస్తామంటే ఊరుకోమని సీఎం వార్నింగ్ ఇచ్చారు.కక్ష సాధించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని..ఈ రాష్ట్రం ఏమవుతుందన్న వాళ్లకు 18 నెలల్లో మంచి ప్రభుత్వంతో సమాధానం చెప్పామని చంద్రబాబు పేర్కొన్నారు.

## పల్నాడులో ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి..

### అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వం: మంత్రి గొట్టిపాటి

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,**గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో పల్నాడు ప్రాంతం రక్తసిక్తంగా మారిందని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి మారి సాగునీరు పారుతోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో పల్నాడులో భయం, హింస రాజ్యమేలాయని, ఇప్పుడు తెలుగుదేశం–జనసేన–బీజేపీ కూటమి హయాంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని ఆయన కొనియాడారు. హింసను ప్రేరేపించే సంస్కృతికి ప్రజలే స్వస్తి పలికారని, అభివృద్ధికి పట్టం కట్టారని ఆయన గుర్తు చేశారు.

వైసీపీ నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వ్యక్తిగత గొడవలకు రాజకీయ రంగు పులుముతూ కుట్రలు చేస్తున్నారని గొట్టిపాటి మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడైనా చిన్న చిన్న తగాదాలు జరిగినా, వాటిని రాజకీయ కోణంలో చిత్రీకరిస్తూ లబ్ధి పొందాలని జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా వైసీపీ నాయకత్వంలో మార్పు రాలేదని, ఇంకా శవ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూడటం దురదృష్టకరమని ఆయన ధ్వజమెత్తారు.

అక్రమ సంపాదనతో పుట్టిన పార్టీకి, ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీకి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని మంత్రి కోరారు. ఆర్థిక ప్రయోజనాలే పరమావధిగా ఏర్పడిన వైసీపీకి, రాష్ట్ర ప్రయోజనాలు మరియు ప్రజా సంక్షేమమే ఊపిరిగా పనిచేసే టీడీపీకి పోలికే లేదన్నారు. నాడు అధికారాన్ని అడ్డం పెట్టుకుని



ఇష్టారాజ్యంగా వ్యవహరించిన వారు, నేడు అధికారం కోల్పోయాక తట్టుకోలేక అసత్య ప్రచారాలకు ఒడిగడుతున్నారని, ఇది వారి నైజాన్ని బయటపెడుతోందని గొట్టిపాటి ఎద్దేవా చేశారు. ఇకపై పల్నాడులో ఫ్యాక్షన్ పాలిటిక్స్ సాగవని, చట్టాన్ని అతిక్రమించే వారు ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉందని, పారిశ్రామికంగా మరియు వ్యవసాయ పరంగా పల్నాడును అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాష్ట్ర ప్రగతి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని అడ్డుకోవడం ఎవరి తరమూ కాదని ఆయన స్పష్టం చేశారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవ శిఖరం 'అన్న' ఎన్టీఆర్..

## వర్ధంతి వేళ సీఎం చంద్రబాబు ఘన నివాళి



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఒక సామాన్య వ్యక్తి కాదని, ఆయనొక కారణజన్ముడు మరియు యుగపురుషుడు అంటూ చంద్రబాబు కొనియాడారు. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఎన్టీఆర్ ప్రస్థానం చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

సినీ రంగంలో తిరుగులేని ధృవతారగా వెలిగిన ఎన్టీఆర్, రాజకీయాల్లోనూ అజేయుడిగా నిలిచారని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు. వెండితెరపై దేవుడిగా కొలవబడిన ఆయన, రాజకీయ కురుక్షేత్రంలో అడుగుపెట్టి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పారని గుర్తుచేశారు. ఆత్మాభిమానం కలిగిన తెలుగు జాతిని ఏకం చేసి, ఢిల్లీ పీఠాన్ని సైతం గడగడలాడించిన ఘనత కేవలం 'అన్న' ఎన్టీఆర్?కే దక్కుతుందని ఆయన భావోద్వేగంగా ట్వీట్ చేశారు. పేదల సంక్షేమమే పరమావధిగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు చరిత్ర గతిని మార్చేశాయని సీఎం ప్రశంసించారు. కేవలం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చడమే కాకుండా, సామాజిక భద్రతా పింఛన్ల ద్వారా వృద్ధులు మరియు అశక్తులకు కొండంత అండగా నిలిచారని గుర్తుచేసుకున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఆయన చేసిన సంస్కరణలు నేటికీ రాజకీయాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చంద్రబాబు అభివర్ణించారు.

తరతరాల చరిత్రను తిరగరాసిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన వేసిన పునాదులపైనే నేటి అభివృద్ధి పథం సాగుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు ప్రజల పక్షాన నిలబడి, వారికి అండగా ఉండటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. తన పరిపాలనతో, ప్రజాభిమానంతో సామాన్యుల పెన్నిధిగా మారిన ఎన్టీఆర్ కీర్తి అజరామరమని, ఆయన ఆలోచనలు భావి తరాలకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి.. నివాళులర్పించిన ఐటీ మంత్రి



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,**తెలుగు జాతిని ప్రపంచానికి పరిచయం చేసిన కథానాయకుడు. టీడీపీ పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు. ఇవాళ ఆయన వర్ధంతి వేడుకలు ఎన్టీఆర్ ఘాట్ వద్ద జరిగాయి. ఈ వేడుకలు మంత్రి లోకేష్ హాజరై ఎన్టీఆర్ సమాధిపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతడితో పాటు పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, అభిమానులు అక్కడికి తరలివచ్చి ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. అదేవిధంగా సినీనటుడు కల్యాణ్ రామ్ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని తన తాత సమాధిపై పూలమాలలు ఉంచి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు.అదేవిధంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని ఎన్టీర్ సమాధిపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ.. నందమూరి తారక రామారావు మరణించి 30ఏళ్లు పూర్తి అయినప్పటికీ ఆయన ప్రజల గుండెల్లో బతికే ఉంటార?ని చెప్పారు. తెలుగు చిత్రసీమలో అనేక రకాల పాత్రలు పోశించి అభిమానుల?ను సంపాదించుకున్నా కథానాయకుడు అని కొనియాడారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ ప్రథకాలు ప్రజల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిద?ర్శనమని కొనియాడారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి సంధ్యారాణి

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** సాలూరు, టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం సాలూరు మండలం శివరాంపురం, పట్టణంలోని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'సంక్షేమ పథకాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్. ఆయన ఆయన స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలి. గిరిజన గ్రామాల అభివృద్ధికి బాటలు వేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుంది. రూ. 2కే కిలో బియ్యం, మహిళలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్, తండ్రి ఆస్తిలో హక్కు, పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం , తాగు, సాగునీటి ప్రాజెక్టులు వంటి అనితర సాధ్యమైన సంక్షేమ పథకాలతో ఎన్టీఆర్? అందరి మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎన్టీఆర్?కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో తీర్మానించాం. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలి. ' అని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్‌పీ భంజ్‌దేవ్, పట్టణ అధ్యక్షుడు తిరుపతిరావు , నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ కమిషన్ కు నూతన నియామకాలు
## ఐదుగురు కమిషనర్ల ఎంపిక ఉత్తర్వులు జారీ




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్?కు ప్రభుత్వం కొత్త సారథులను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్?గా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్, ఒంటేరు రవిబాబు , పరవాడ సింహాచలం నాయుడు ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు పదవిలో కొనసాగుతారు.ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్?లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## నటుడు బండ్ల గణేశ్ తిరుమలకు
## పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18, ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ తిరుమలకు పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. వైసీపీ హయాంలో చంద్రబాబు అరెస్టైన సందర్భంలో శ్రీనివాసుడికి మొక్కుకున్నానని, తాజాగా ఈ మొక్కు చెల్లించుకోవడానికి సంకల్ప యాత్ర చేపడుతున్నానని వివరించారు. 'నా గడప నుంచి నీ కొండ దాకా పాదయాత్ర' చేస్తానని తిరుమల వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నానని ఆయన గుర్తుచేసుకున్నారు. రేపు ఉదయం 9 గంటలకు షాద్ నగర్ లోని తన నివాసం నుంచి పాదయాత్ర ప్రారంభిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.'దేశం గర్వించే దార్శనికుడు చంద్రబాబుపై అభాండాలు తొలగిపోవాలని జైలు నుంచి ఆయన బయటకు రావాలని సుప్రీంకోర్టు గడపపై నిలుచుని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించా. తిరుమలకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నా. చంద్రబాబు మళ్లీ పూర్వ వైభవాన్ని సాధించుకున్నారు. ఇటీవలే ఆయనపై కేసులన్నీ కొట్టేశారు. దీంతో నా మనసు కుదుటపడింది. నా కుటుంబం మొక్కు గుర్తుతెచ్చుకుంది. ఇంకా నా గడప నన్ను అడుగుతోంది మొక్కు తీర్చుకోమని. శేషాచలం కొండ పిలుస్తోంది వచ్చి దర్శించుకోమని. అందుకే అమ్మానాన్నల ఆశీర్వాదాలతో షాద్?నగర్?లోని మా ఇంటి గడప ముందు కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభిస్తాను. ఆ శ్రీనివాసుని అనుగ్రహంతో కొండకు చేరి దర్శనం చేసుకుంటాను. ఇది రాజకీయ యాత్ర కాదు. నా మనోవేదన తీర్చిన ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి నా మొక్కుబడి చెల్లింపు' అని బండ్ల గణేశ్? తెలిపారు

# డ్వాక్రా మహిళలకు .. రూ. 3 లక్షల వరకూ వడ్డీ లేని రుణం

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18, డ్వాక్రా మహిళల కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటాయి. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం తక్కువ వడ్డీకి రుణాలు, ఒక్కోసారి వడ్డీ లేని రణాలు అందిస్నుచవతీత్చంటాయి. అలాంటి అద్భుత అవకాశమే ఇప్పుడు మరోసారి డ్వాక్రా మహిళల ముందు ఉంది. లక్ష రూపాయల నుంచి రూ.3 లక్షల వరకూ వడ్డీ లేని రుణం పొందడమే కాకుండా.. అందులో 50 వేల రూపాయలు రాయితీ కూడా లభించనుంది. అయితే ఇది కేవలం శ్రీసత్యసాయి జిల్లాలోని డ్వాక్రా మహిళలకు మాత్రమే. అందులోనూ ఎస్సీ మహిళలకు మాత్రమే ఇప్పుడు ఈ అవకాశం ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలోని ఎస్సీ మహిళలకు ప్రభుత్వం వడ్డీ లేని రుణం అందిస్తోంది. వీరికి రుణాలు అందించేందుకు పీఎం అజయ్ పథకం కింద 130 యూనిట్లను జిల్లాకు కేటాయించారు. అయితే ఈ రుణాలు పొందేందుకు పొదుపు సంఘాలలోని ఎస్సీ మహిళలు మాత్రమే అర్హులు. వీరికి ప్రధానమంత్రి అనుసూచిత జాతీయ అభ్యుదయ యోజన కింద వడ్డీ లేని రుణాలు అందిస్తారు. ఈ మేరకు ఏపీ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈవో ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా 20 ఏళ్ల నుంచి 35 ఏళ్లలోపు ఉన్న డ్వాక్రా మహిళలకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకూ వడ్డీ లేని రుణం అందిస్తారు. ఇందులో 50 వేల రూపాయల రాయితీ కూడా ఇస్తారు. ఈ డబ్బులతో ఆటోలు తీసుకునే వీలుంది. అలాగే బ్యూటీపార్లర్లు, చీరలు, దుస్తులు, కేఫ్?లు, శీతల పానీయాలు వంటి యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఎస్సీ మహిళల జనాభా ప్రాతిపదికన మండలాల వారీగా యూనిట్లు కేటాయిస్తామని.. మండలాల్లోని మహిళా సమాఖ్యలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని మహిళలకు సూచించారు. ప్రధానమంత్రి అనుసూచిత జాతీయ అభ్యుదయ



యోజన అనే పథకం కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని ఒక పథకం. షెడ్యూల్డ్ కులాలలో సామాజిక-ఆర్థిక అభ్యుదయాన్ని, నైపుణ్యాలను పెంపొందించడంతో పాటుగా, ఆదాయాన్ని సృష్టించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ఈ పథకం ఉద్దేశం. ఈ పథకం కింద ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాల్లో నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధి, మౌలిక సదుపాయాలకు నిధులు అందిస్తారు. ఎస్సీ సామాజికవర్గంలో పేదరికాన్ని తగ్గించటంతో పాటుగా సామాజిక, ఆర్థిక అభివృద్ధిని సాధించడం పీఎం అజయ్ పథకం ఉద్దేశం. ఈ క్రమంలోనే శ్రీసత్యసాయి జిల్లాలోని ఎస్సీ మహిళల జీవనోపాధి కోసం 130 యూనిట్లు మంజూరు చేశారు. ఈ యూనిట్ల కింద వడ్డీ లేని రుణాలు అందించనున్నారు.

# ఏపీలో నకిలీ మద్యం కలకలం.. ఇద్దరు టెక్కీల మృతిపై వైకాపా నిప్పులు




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,అన్నమయ్య జిల్లాలో చోటుచేసుకున్న విషాద ఘటన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. నిన్న సాయంత్రం స్నేహితులతో కలిసి మద్యం సేవించిన మణికుమార్, పుష్పరాజ్ అనే ఇద్దరు సాఫ్ట్?వేర్ ఉద్యోగులు అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు. నిండు నూరేళ్ల భవిష్యత్తు ఉన్న యువ ఇంజనీర్లు ఇలా నకిలీ మద్యం బారిన పడి మరణించడం స్థానికంగా పెను విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన వైఎసచవతీచర్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో సామాన్యుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మరణాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే నైతిక బాధ్యత వహించాలని వైకాపా డిమాండ్ చేసింది. రాష్ట్రంలో నాణ్యత లేని, గడువు ముగిసిన (జుఇజూఅతీవఱ) మద్యం ఏరులై పారుతోందని, దీనివల్ల అమాయకులు బలవుతున్నారని 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. సాఫ్ట్?వేర్ ఉద్యోగుల మరణం కేవలం ప్రమాదం కాదని, అది ప్రభుత్వ వైఫల్యం వల్ల జరిగిన హత్యలుగానే పరిగణించాలని పార్టీ నేతలు మండిపడుతున్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న మద్యం విక్రయాల వెనుక భారీ కుట్ర దాగి ఉందని వైకాపా ఆరోపిస్తోంది. అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన లిక్కర్ సిండికేట్లే ఈ నకిలీ మరియు ఎక్స్?పైర్డ్ మద్యాన్ని మార్కెట్లోకి పంపిస్తున్నాయని విమర్శించింది. కేవలం సొమ్ము చేసుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్న ఈ సిండికేట్లు, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నాయని ఆరోపించింది. నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేసి, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ విక్రయాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొంది.
ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం పాలసీలో పారదర్శకత లోపించిందని, దీనివల్ల నకిలీ మద్యం ముఠాలు రెచ్చిపోతున్నాయని వైకాపా విమర్శల సారాంశం. తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ కోరుతోంది. మరణించిన సాఫ్ట్?వేర్ ఉద్యోగుల కుటుంబాలకు న్యాయం చేయాలని, రాష్ట్రంలో మద్యం మాఫియాను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తోంది.

# సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతల వారీగా చేపట్టాలని ఆదేశం

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18, రాష్ట్రంలోని కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సీఎం చంద్ర?బాబు అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది (2026) లోపే వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. దావోస్ పర్యటనకు వెళ్లే ముందు అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన కీలక ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.గతంలో హంద్రీ-నీవా కాలువ వెడల్పు, పోలవరం పనులను వేగవంతం చేసిన తరహాలోనే ఈ ఏడాది వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సీఎం స్పష్టం చేశారు. త్వరలోనే తాను వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో పూర్వోదయ పథకం, పీపీపీ పద్ధతిలో చేపట్టాల్సిన ప్రాజెక్టులు, జల్ జీవన్ మిషన్ వంటి అంశాలపై చర్చించారు.పూర్వోదయ పథకం ద్వారా ప్రకాశం, రాయలసీమల్లోని 9 జిల్లాలను అభివృద్ధి చేయవచ్చని, ముఖ్యంగా ఉద్యాన రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని సీఎం అన్నారు. ఈ ఏడాది 2 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు పండేలా చూడాలని సూచించారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయంలో కేంద్రంతో, పొరుగు రాష్ట్రంతో చర్చలు జరపాలని తెలిపారు. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని వాడుకోవాలన్నదే ఉద్దేశమని, తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు తాము




అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు.పీపీపీ పద్ధతిలో చేపట్టేందుకు గుర్తించిన 290 ప్రాజెక్టులపై సమగ్ర జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. తాను దావోస్ పర్యటన నుంచి తిరిగి వచ్చేసరికి అన్ని ప్రాజెక్టులపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ హీరో విజయ్ మరో కీలక ప్రకటన


క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18, తమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అక్కడ రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. పార్టీలన్నీ గెలుపొందేందుకు ఇప్పటినుంచే ప్రచారం మొదలుపెట్టాయి. ఎన్నికల మేనిఫెస్టోలను కూడా విడుదల చేస్తూ ప్రజలను తమవైపుకు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తోన్నాయి. ఈ సారి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి. ఎందుకంటే మరో కొత్త పార్టీ బరిలోకి దిగుతోంది. అదే హీరో విజయ్ స్థాపించిన పార్టీ. టీవీకే పార్టీ కూడా ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఇటీవల విజయ్ భారీ బహిరంగ సభలు నిర్వహిస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో ముందడుగు వేశారు. శనివారం పార్టీ ప్రచార కమిటీని విజయ్ ప్రకటించారు.
ఎన్నికల బరిలో.. కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన చేదు జ్ఞాపకాన్ని మిగిల్చినా వెనుకడుగు వేయకుండా ఎన్నికల బరిలో ముందుకే అడుగేస్తున్నారు అధ్యక్షుడు విజయ్?. ఒకవైపు తన అభిమానులకు, మరోవైపు రాజకీయ వ్యూహకర్తలను ఆసరాగా చేసుకుని రాజకీయ రణక్షేత్రంలో విజయబావుటా ఎగురవేసేందుకు



ఎత్తులు వేస్తున్నారు. కరూర్? తొక్కిసలాట ఘటన తర్వాత కోర్టులు, కేసులు కొంత అడ్డంకిగా మారాయి. అయితే అవేమి పట్టించుకోకుండా ముందుకెళ్తున్నారు ఇళయ దళపతి. తాజాగా 10 మంది పేర్లతో పార్టీ ప్రచార కమిటీని ప్రకటించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి భుస్సీ ఆనంద్, జనరల్ సెక్రటరీ ఆదవ్ అర్జున, పార్టీ హై-లెవల్ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ చీఫ్ కో-ఆర్డినేటర్ కేఏ.సెంగోట్టియన్?తో పాటు ఎ.పార్తీబన్, బి.రాజ్?కుమార్, కేవీ.విజయ్ దాము, ఎస్?పీ.సెల్వమ్, కె.పిచాయ్ రత్నం కరికాలన్, ఎం.సెరవు మొహిదీన్ అలియాస్ నియాస్, జే.కేథరిన్ పాండియన్ సభ్యులుగా ఉంటారని విజయ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.
విజయ్ సత్తా చూపుతారా..? తమిళనాడులోని 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కార్యక్రమాలు, సభలు, సమావేశాలు వంటి వ్యవహారాలు ఈ కమిటీ పర్యవేక్షణలోనే జరుగుతాయి. కొత్తగా ఏర్పాటైన కమిటీకి పార్టీ కార్యకర్తలు, ఆఫీస్ బేరర్లు పూర్తి సహకారం అందించాలని విజయ్ కోరారు. ఈ పొంగల్?కి విజయ్? నటించిన జన నాయగన్? విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్? కారణలతో మూవీ వాయిదా పడింది. అయినా కూడా ఏమాత్రం నిరుత్సాహపడకుండా తన పార్టీ పనుల్లో నిమగ్నమయ్యారు. అన్నాడిఎంకె పార్టీతో పాటు తమిళనాడులో తనతో కలిసి వచ్చే నాయకులను పార్టీలో చేర్చుకుంటూ ప్రత్యర్థి పార్టీల గుండెల్లో గుబులు రేపుతున్నారు. దీంతో ఈసారి జరిగే ఎన్నికల్లో అటు, అన్నాతో పాటు బరిలో నిలవడంతో త్రిముఖ పోటీ తప్పేలా లేదు. అయితే కొత్తగా బరిలోకి దిగుతున్న నటుడు విజయ్? ఏమేరకు సక్సెస్? అవుతారనేది తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది.

# సిక్కోలు సాగునీటికి 'పూర్వోదయం' వంశధార గొట్టా బ్యారేజీ

**జిల్లా ప్రాజెక్టులకు కేంద్ర నిధుల వరద**
**- వంశధార, మహేంద్రతనయ, మడ్డువలసకు భారీగా కేటాయింపులు**
**- రెండేళ్లలో పనులు పూర్తిచేసేలా ప్రణాళిక**
**- ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అంతా సస్యశ్యామలం**



**క్రైం కౌంటర్ న్యూస్,** శ్రీకాకుళం, జనవరి 18 : ఏళ్ల తరబడి సాగునీటి కోసం ఎదురుచూస్తున్న సిక్కోలు రైతాంగానికి శుభవార్త. పెండింగ్? ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్వోదయం పథకం ద్వారా భారీగా నిధులను కేటాయించింది. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల కోసం కేంద్రం రూ. 14,100 కోట్లు వెచ్చిస్తుండగా, అందులో ఉత్తరాంధ్ర జిల్లాలకు, ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ప్రత్యేకంగా రూ.5వేల కోట్లు కేటాయించారు. ఈ నిధులతో జిల్లాలోని వంశధార, నాగావళి, మహేంద్రతనయ వంటి జీవనదుల ఆధారంగా చేపట్టిన ప్రాజెక్టులను వచ్చే రెండేళ్లలో పూర్తి చేసి, ప్రతి ఎకరానికీ నీరందించాలని ప్రభుత్వం సంకల్పించింది.

ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతోనే...

సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్? పనులపై ఇటీవల సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో కేంద్రానికి ప్రత్యేక నివేదిక సమర్పించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సీఎం విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్రం .. 'పూర్వోదయం'లో మన ప్రాజెక్టులను చేర్చింది. దీంతో జిల్లా దశ తిరగనుంది.

మహేంద్రతనయకు మహర్దశ..

జిల్లా రైతుల చిరకాల స్వప్నమైన 'మహేంద్రతనయ ఆఫ్? షోర్? రిజర్వాయర్?' పనులకు ఈసారి భారీ ఊరట లభించింది. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ. 506.68 కోట్లు కేటాయించారు. దీనిద్వారా కొత్తగా 24,600 ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా మెళియాపుట్టి, పాతపట్నం, టెక్కలి ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీరనుంది.

నదుల అనుసంధానానికి మోక్షం..

జిల్లాలోని రెండు ప్రధాన నదులైన వంశధార–నాగావళి అనుసంధానం ప్రక్రియకు నిధుల కొరత తీరనుంది. ఈ లింక్? కెనాల్? పనులకు రూ. 72.50 కోట్లు కేటాయించారు. ఇది పూర్తయితే 5 వేల ఎకరాల కొత్త ఆయకట్టుతో పాటు, మరో 18వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. గొట్టా బ్యారేజీ కుడి ప్రధాన కాలువ, వంశధార రెండో దశ పనులకు రూ. 171.91 కోట్లు, హిరమండలం రిజర్వాయర్?కు రూ.176.35 కోట్లు కేటాయించారు. తద్వారా వంశధార ఆయకట్టు రైతులకు భరోసా లభించింది.

జల సిరుల 'సుజల స్రవంతి'..

ఉత్తరాంధ్ర జిల్లాల వర ప్రదాయిని 'ఉత్తరాంధ్ర సుజల స్రవంతి'కి ఈ పథకంలో అత్యధిక ప్రాధాన్యం దక్కింది. దీనికి రూ.2,672.2 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో పనులు వేగవంతమైతే జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు గోదావరి జలాలు అందుతాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.1.30 లక్షల ఎకరాలకు కొత్తగా నీరందే అవకాశం ఉంది.

మడ్డువలస, తోటపల్లికి భరోసా...

జిల్లాలో మరో కీలక ప్రాజెక్టుయిన మడ్డువలస రిజర్వాయర్? రెండో దశ పనులకు రూ.30.04 కోట్లు, నాగావళి–చంపావతి అనుసంధానానికి రూ.21.53 కోట్లు కేటాయించారు. అలాగే తోటపల్లి బ్యారేజీ పనులకు రూ. 263.36 కోట్లు కేటాయించడం ద్వారా ఉమ్మడి జిల్లాలోని రాజాం, ఎచ్చెర్ల తదితర నియోజకవర్గాల ఆయకట్టుకు మేలు జరగనుంది.

# భోజనం చేస్తున్న కూలీల పైకి దూసుకొచ్చిన కారు.. ఇద్దరు మృతి, 20మందికి గాయాలు!




**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** మధ్యప్రదేశ్‌లోని జబల్?పూర్?లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇద్దరు కూలీ ప్రాణాలు కోల్పోగా, మరో ఇరవై మంది గాయపడ్డారు. రోడ్డు పక్కన భోజనం చేస్తున్న వారిపై వేగంగా వచ్చిన కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళా కార్మికులు మృతి చెందారు. వేగంగా వెళ్తున్న కారు అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ సంఘటన స్థలంలో తీవ్ర భయానక వాతావరణం నెలకొంది. అటుగా వెళ్తున్న ప్రయాణికులు, పోలీసులు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఐదుగురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.జబల్పూర్?లోని బరేలా హైవేపై వేగంగా వచ్చిన క్రెటా కారు గందరగోళానికి కారణమైంది. రోడ్డు పక్కన కూర్చుని భోజనం చేస్తున్న కార్మికులపై కారును వేగంగా దూసుకుపోయింది. ఈ ప్రమాదం గందరగోళంగా మారింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని అంబులెన్స్?లో ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు మహిళా కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఐదుగురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు. కార్మికులు హైవేపై గ్రిల్?కు పెయింట్ వేస్తున్నారు. గుర్తు తెలియని డ్రైవర్?పై పోలీసులు కేసు నమోదు చేసిన పోలీసులు, అతని కోసం వెతకడం ప్రారంభించారు.నిజానికి, బరేలాలోని ఏక్తా చౌక్ వద్ద రోడ్డు డివైడర్? మరమత్తులు, పెయింటింగ్ పనులు జరుగుతున్నాయి. రెండు డజన్లకు పైగా కార్మికులు ఈ పనిలో నిమగ్నమై ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో, కార్మికులు భోజనం చేస్తుండగా, వేగంగా వచ్చిన తెల్లటి కారు అదుపుతప్పి కార్మికులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మరణించగా, అనేక మంది గాయపడ్డారని సమాచారం. గాయపడిన వారిని మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన మహిళలను 40 ఏళ్ల లచు బాయి, చెన్ వటి కెగా గుర్తించారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులందరూ మల్లా ప్రాంత నివాసితులు.

# స్వచ్ఛతలో కీలకం.. వేతనం అందక దైన్యం



**జీతాలకు నోచుకోని పారిశుధ్య కార్మికులు**
**చెల్లించలేకపోతున్న మేజర్ పంచాయతీలు**
**రెండు నెలల నుంచి ఆరు నెలల వరకు బకాయిలు**
**010 పద్దు అమలు కోసం ఫలించని ఎదురుచూపులు**

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** – టీడీపీ నాయకుల నుంచి డబ్బులు తీసుకుంటున్న ఆ వ్యక్తి శృంగవరపుకోట మేజర్? పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు. ఇతనికి ఆరు నెలలుగా జీతం లేదు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పారిశుధ్య కార్మికుల కుటుంబాలు సంక్రాంతి పండగ చేసుకొనేందుకు అందరికీ తలా రూ.పది వేలు చొప్పున సర్దుబాటు చేయాలని పంచాయతీ పరిధిలోని నాయకలు పెదగాడ రాజు, చెక్కా కిరణ్? కుమార్?, కాపుగంటి శ్రీనివాసరావు, అనకాపల్లి చెల్లియ్యలకు సూచించారు. ఈనెల 13న సాయంత్రం వీరంతా పంచాయతీ మేస్త్రీ కృష్ణ సమక్షంలో ఈ సొమ్మును అప్పుగా అందించారు.

మేజర్ పంచాయతీల్లోని పారిశుధ్య కార్మికులు జీతాలకు నోచక ఇబ్బందులు పడుతున్నారు. ఏటా పండగ సమయంలో కూడా అప్పులపై ఆధారపడుతున్నారు. ఎస్?.కోట పంచాయతీ ఆరు నెలల జీతాలకు గాను సంక్రాంతికి రెండు నెలల జీతాలు చెల్లించేందుకు బిల్లులు పెట్టింది. కొన్ని సాంకేతిక కారణాలతో ఈ బిల్లులు మంజూరు కాకపోవడంతో ఈ పండగకు కూడా అప్పు తీసుకోవాల్సి వచ్చింది. ఈ మేజర్? పంచాయతీ పరిధిలో 12 మంది శాశ్వత పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.6.50 లక్షలు, కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న 36 మంది పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.7.80 లక్షలు జీతాన్ని పంచాయతీ అందిస్తుంది. వీరు కాక క్లాప్? మిత్రలకు నెలకు రూ.96వేల వరకు జీతాలు అందిస్తున్నారు. ఇలా నెలకు మొత్తం రూ. 15.26 లక్షల చొప్పున ఏడాదికి రూ.1.83 కోట్లు పంచాయతీ ఆదాయం నుంచి వీరి జీతాలకు పోతుంది. ఇందుకు అనుగుణంగా పంచాయతీకి ఆదాయం లేదు. దీంతో రెండు నెలల జీతాలు చెల్లించడం ఆనవాయితీగా మారింది. నాలుగు నెలల బకాయిలు ఎప్పుడూ వెనక్కి ఉంటూనే ఉన్నాయి.

– కొత్తవలస మేజర్? పంచాయతీ పరిధిలో 69 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారు. మూడు నుంచి ఐదు నెలల బకాయిలు ఉంటున్నాయి. చీపురపల్లి మేజర్? పంచాయతీలో 52 మంది పారిశుధ్య కార్మికులకు రెండు నెలల బకాయిలు ఉన్నాయి. గరివిడి, జామి వంటి మేజర్? పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి. ఏ నెలకు ఆ నెల జీతాలు అందక పారిశుధ్య కార్మిక కుటుంబాలు సాధారణ రోజుల్లోనే కాదు పండగ సమయంలోనూ ఆర్థిక కష్టాలు అనుభవిస్తున్నారు.ప్రజారోగ్యమే లక్ష్యంగా..

పల్లె ప్రజలు నిద్ర లేవకముందే వానైనా, చలైనా వీధుల్లో కనిపిస్తారు. చెత్తా, చెదారం ఏరివేతతో పాటు మురుగు కాలువలను శుభ్రం చేస్తారు. ప్రజారోగ్యానికి తమ వంతు సహకారం అందిస్తున్నారు. వీరు ఒక్క రోజు పనికి రాకపోతే వీధులు చెత్తా చెదారంతో నిండిపోతాయి. మురుగు కాలువలు కంపుకొడతాయి. ప్రజారోగ్యం కాపాడుతున్న కార్మికులకు సకాలంలో జీతాలు అందకపోతే ఎవరికీ పట్టడం లేదు.

ఫలించని ఎదరుచూపులు

పంచాయతీ పారిశుధ్య కార్మికులు చాలా ఏళ్లుగా 010 పద్దు అమలు కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం దీన్ని అమలు చేయకపోవడంతో వీరి ఆశలు ఫలించడం లేదు. పంచాయతీల్లో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన శాశ్వత ఉద్యోగులకు ప్రభుత్వం 010 పద్దు కింద జీతాలను చెల్లిస్తోంది. పంచాయతీల్లో శాశ్వత ప్రాతిపాదికన పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మాత్రం ఈ పద్దు అమల్లో లేదు. దీన్ని అమలు చేయాలని చాలా ఏళ్లుగా కార్మికులు డిమాండ్? చేస్తున్నారు.

– కూటమి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చింది. పది వేల జనాభాపైబడి ఉన్న మేజర్? పంచాయతీలన్నింటినీ రూర్బన్? పంచాయతీలుగా మార్చింది. రూరల్?కు అర్బన్?కు (గ్రామాలకు ఎక్కువ, పట్టణాలకు తక్కువ)మధ్యస్థంగా ఉండడంతో వీటిని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని చూస్తోంది. రూర్బన్? పాలన పట్టాలెక్కిన తరువాతైన పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు అందుతాయేమో చూడాలి.

# అదుపు తప్పి.. రక్షణ గోడను ఢీకొట్టి



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** సీతంపేట రూరల్, సీతంపేట ఏజెన్సీలో పర్యాటకంగా అభివృద్ధి చెందు తున్న ఆడలి వ్యూపాయింట్? రెండో మలుపు వద్ద ఓ ఆటో అదుపుతప్పి రక్షణగోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్? మృతిచెందాడు. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సీతంపేట ఎస్?ఐ అమ్మనరావు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం వసుందర గ్రామానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు బోయిన సురేష్?కుమార్?, బి.శ్రీజ, లాస్య, మౌనిక, రాజేష్?, సందీప్?లు ఆదివారం కొసమాలకి చెందిన ముల్లి చంద్రరావు ఆటోను బుక్? చేసుకొని ఆడలి వ్యూపాయింట్?కు వచ్చారు. అక్కడి ప్రకృతి అందాలను తిలకించి కాసేపు సరదాగా గడిపారు. సాయంత్రం వ్యూపాయింట్? నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. అయితే ఘాట్?రోడ్డు దిగుతుండగా బిడిందిగూడ మలుపు వద్ద ఆటో అదుపుతప్పి రక్షణగోడను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన క్షతగాత్రులను స్థానికుల సహాయంతో 108 వాహనంలో సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వారిని పరిశీలించగా అప్పటికే ఆటోడ్రైవర్? చంద్రరావు(39) మృతి చెందినట్లు నిర్ధారించారు. మిగిలిన వారికి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం సురేష్?కుమార్?, శ్రీజ, లాస్య, మౌనిక, సందీప్?లను శ్రీకాకుళం రిమ్స్? ఆసుపత్రికి రిఫర్? చేశారు రాజేష్? పరిస్థితి నిలకడగా ఉండడంతో సీతంపేట ఏరియా ఆసుపత్రిలోనే చికిత్స అందిస్తున్నారు. కాగా ప్రమాదం విషయం తెలుసుకున్న ఎస్?ఐ తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఆడలి వ్యూపాయింట్?ను ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఆ మార్గంలో ప్రయాణించిన వారిలో నలుగురు మృత్యువాతపడ్డారు. పదుల సంఖ్యలో పర్యాటకులు తీవ్రగాయాల పాలయ్యారు. ఈ మార్గంలో అత్యధికంగా మలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన ఐటీడీఏ అధికారులు ఐదు చోట్ల సుమారు రూ.1.20కోట్లతో రక్షణ గోడలు నిర్మించారు.

# ఎన్నికల్లో కొడుకు విజయం.. మరునాడే తండ్రి మృతి

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** కొడుకు పుట్టినప్పుడు కాదు.. అతడు ప్రయోజకుడు అయినప్పుడే తండ్రికి నిజమైన పుత్రోత్సాహం అంటుంటారు. కొడుకు విజయం కంటే తండ్రికి కావాల్సింది ఇంకేం ఉండదని చెబుతుంటారు. అలాంటి కొడుకు ఎన్నికల్లో గెలవగా.. పుత్రోత్సాన్ని ఆస్వాదించకుండానే.. ఓ తండ్రి అనంతలోకాలకు వెళ్లిపోయారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకుడు, మహారాష్ట్ర మాజీ కేబినెట్ మంత్రి రాజ్ కె పురోహిత్ 70 ఏళ్ల వయసులో ఆదివారం (జనవరి 18) తెల్లవారుజామున కన్నుమూశారు. ముంబైలోని 'బాంబే ఆసుపత్రి'లో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణాన్ని పార్టీ వర్గాలు ధృవీకరించాయి. అయితే ఇటీవల జరిగిన ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన కొడుకు విజయం సాధించడం గమనార్హం. రాజ్ కె పురోహిత్ కొడుకు ఆకాశ్ రాజ్ పురోహిత్.. ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 121వ వార్డు నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించాడు. ఆ మరుసటి రోజే రాజ్ కె పురోహిత్ చనిపోవడం.. ఆ కుటంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. గెలిచిన ఆనందం ఎంతో సేపు నిలవలేదు. కాగా, ఆకాశ్ పురోహిత్ విజయాన్ని శుక్రవారం (జనవరి 16) పార్టీ కార్యకర్తలు కోలాహలంగా జరుపుకున్నారు. కానీ సీనియర్ నేత మరణంతో పార్టీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రాజ్ కె పురోహిత్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో జనవరి 15న సాయంత్రం ఆయన బాంబే ఆసుపత్రిలో చేరారు. అనంతరం చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. ముంబై రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన రాజ్ కె పురోహిత్?ను గుర్తుచేసుకుంటూ.. పార్టీలకు అతీతంగా నాయకులు సంతాపం తెలిపారు. ఆదివారం ( జనవరి 18 ) మధ్యాహ్నం సోనార్ లేన్ శ్మశానంలో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి. సుదీర్ఘ రాజకీయ జీవితం..కాగా, రాజ్ కె. పురోహిత్ ఐదుసార్లు మహారాష్ట్ర శాసనసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ముంబాదేవి నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు, కొలాబా నియోజకవర్గానికి ఒకసారి ప్రాతినిధ్యం వహించారు. 25 సంవత్సరాలకు పైగా తన రాజకీయ జీవితంలో.. ముంబై సమస్యలపై బలమైన అవగాహన కలిగిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాకుండా దక్షిణ ముంబైలో బీజేపీని బలోపేతం చేయడంలో కూడా రాజ్ కె పురోహిత్ కీలక పాత్ర పోషించారు. మంత్రిగా ఉన్న సమయంలో ముంబైలో పెరిగిన అద్దె వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజ్ కె పురోహిత్ దృష్టి సారించారు. మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాలకు ఉపశమనం కలిగించే విధానాలపై కృషి చేశారు. పురోహిత్ ఏది ఉన్నా బహిరంగంగా మాట్లాడతాడని, నిజాయితీపరుడని ఆయన సహచరులు చెబుతున్నారు.

## సినిమా



# రవితేజ, కృష్ణవంశీ ఎందుకు మాట్లాడుకోరు.?

నటుడు శివాజీ రాజా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఖడ్గం సినిమా షూటింగ్ అనుభవాలు, రవితేజ–కృష్ణవంశీ మధ్య విభేదాలు, అమృతం సీరియల్ నుంచి వైదొలగడం లాంటి అంశాలపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఖడ్గం సినిమాలోని ఒక ముఖ్యమైన సన్నివేశాన్ని గుర్తుచేసుకుంటూ.. తాను ఆ పాత్ర చేయడానికి మొదట నిరాకరించానని తెలిపారు. అయితే, దర్శకుడు కృష్ణవంశీ పట్టుబట్టడంతో ఆ పాత్రను అంగీకరించానని చెప్పారు. ఆ సన్నివేశం షూటింగ్ సమయంలో, ప్రకాష్ రాజ్, రవితేజ, శ్రీకాంత్?లతో కలిసి తాను నవ్వుతూ ఉండగా, కృష్ణవంశీ కోప్పడ్డారని వివరించారు. ఒకే షాట్లో షూటింగ్ పూర్తి చేశారని ఆయన తెలిపారు. ఈ సినిమా ద్వారా తనకు లభించిన గుర్తింపు కృష్ణవంశీకే దక్కుతుందని శివాజీ రాజా పేర్కొన్నారు. ఖడ్గం సినిమాలోని 'శాంతి శాంతి అని చెప్పి మమ్మల్ని ఆపుతున్నారు కానీ, రెండే రెండు నిమిషాలు ఆపి వదిలి చూడండి' అనే డైలాగ్ ఇప్పటికీ దేశవ్యాప్తంగా సర్జికల్ స్ట్రైక్స్ లాంటి సందర్భాల్లో చర్చనీయాంశమవుతుందని ఆయన గుర్తుచేశారు.రవితేజ, కృష్ణవంశీ ఎందుకు మాట్లాడుకోవడం లేదనే ప్రశ్నకు శివాజీ రాజా స్పందిస్తూ.. వారిద్దరూ తనకు మంచి స్నేహితులని, వారి మధ్య ఏం జరిగిందో తనకు తెలియదని చెప్పారు. అది తన వ్యక్తిగత విషయం కాదని, ఉన్నది ఉన్నట్లు మాట్లాడే తాను ఊహాగానాలతో సమాధానం చెప్పలేనని అన్నారు. అమృతం సీరియల్ నుంచి వైదొలగడానికి కారణాలు ఉన్నాయన్నారు. సీరియల్ హిట్ అయిన తర్వాత ఈగో సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు. ఒక హిట్ వచ్చినప్పుడు ఇది నా వల్ల అని అనుకోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తాను డబ్బింగ్ చెప్పడం ఆలస్యమైందని, తనపై టీమ్ నుంచి ఒక ప్రమోషన్ విడుదలైందని తెలిపారు. అప్పటి వయస్సులో ఉన్న ఒత్తిడులు, సినిమా షూటింగ్ బిజీ షెడ్యూల్స్ వల్ల కొన్ని పొరపాట్లు జరిగి ఉండవచ్చని, అయితే తన తప్పు 1 శాతం కూడా లేదని ఆయన నొక్కి చెప్పారు. దర్శకుడు గంగరాజు, కెమెరామెన్ సెంథిల్, చంద్రశేఖర్ ఏలేటి లాంటి టీమ్ సభ్యుల పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని తెలిపారు. తన ఇంప్రొవైజేషన్ వల్ల గంగరాజు నొచ్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని, ఆయన రచనలో ఆయన గొప్ప అయితే, తన ప్రొఫెషన్?లో తాను గొప్ప అని భావించానని చెప్పారు.





# అవిసె గింజల పొడి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.

అవిసె గింజలు ఒమేగా-3 కొవ్వులు, ఫైబర్, లిగ్నన్?లను కలిగి ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. విత్తనాలను రుబ్బుకోవడం వల్ల బయటి పొర విచ్ఛిన్నమవుతుంది. తద్వారా శరీరం పోషకాలను బాగా గ్రహించగలుగుతుంది. ప్రతిరోజూ 1 నుండి 2 టీస్పూన్లు తీసుకోవడం జీర్ణక్రియ, గుండె ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది.

గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్ లోని ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. రోజుకు 30 గ్రాములు తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. లిగ్నన్లు మంటను తగ్గిస్తాయి. రక్త నాళాలలో ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. అవిసె గింజల్లోని ఫైబర్ కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. రక్తంలో చక్కెరలో ఆకస్మిక హెచ్చుతగ్గులను నివారిస్తుంది. ప్రతిరోజూ రెండు టేబుల్ స్పూన్లు తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుందని పరిశోధనలో తేలింది. లిగ్నన్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్?లోని ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అలాగే గట్ బాక్టీరియాను సమతుల్యం చేస్తుంది. ఇది ఉబ్బరం, ×దీూతో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. రోజువారీ వినియోగం ప్రేగు కదలికలను సులభతరం చేయడానికి, పెద్దప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. గ్రౌండ్ ఫ్లాక్స్ సీడ్ ఆకలి హార్మోన్లను తగ్గిస్తుంది. ఇది అతిగా తినకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. రోజువారీ వినియోగం కేలరీల తీసుకోవడం తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కొవ్వు, ప్రోటీన్, ఫైబర్ రక్తంలో చక్కెరను స్థిరీకరించడానికి సహాయపడతాయి.అవిసె గింజల్లోని లిగ్నన్లు హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. మొటిమలు, పొడి చర్మాన్ని తగ్గిస్తాయి. ఒమేగా-3లు చర్మాన్ని లోపలి నుండి హైడ్రేట్ చేస్తాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం వృద్ధాప్యం, ఫ్రీ రాడికల్స్ ప్రభావాలను తగ్గిస్తుంది. పరిశోధన ప్రకారం.. అవిసె గింజలలోని లిగ్నన్లు అదనపు ఈస్ట్రోజెన్?తో బంధించి రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఫైబర్ శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది క్యాన్సర్?కు నివారణ కానప్పటికీ, ఇది ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

అవిసె గింజల్లోని ఫైటోఈస్ట్రోజెన్లు ఎముక సాంద్రతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. అవిసె గింజల్లోని ఖనిజాలు విటమిన్ డి ప్రభావాలను పెంచుతాయి. అవిసె గింజలను తీసుకోవడం వల్ల ఎముక ఖనిజ సాంద్రత పెరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

(నోట్?: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)



## రోజుకో దానిమ్మ పండు తింటే ఏమవుతుంది..?

దానిమ్మలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రోజూ దానిమ్మ తినడం వల్ల అనేక వ్యాధులు రాకుండా నిరోధించవచ్చు. దానిమ్మలోని పాలీఫెనాల్స్, విటమిన్ సి కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు ముడతలు, చర్మపు మచ్చలను కూడా తగ్గిస్తాయి. దానిమ్మ తినడంతో పాటు, దాని రసం జీవక్రియను మెరుగుపరుస్తుంది. ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడి, వాపును తగ్గిస్తుందని, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. మీరు రోజూ దానిమ్మపండు తినడం వల్ల ఏమి జరుగుతుందో, ఎవరు దానిమ్మ తినకూడదో ఇక్కడ చూద్దాం..

దానిమ్మ తినడం వల్ల శరీరానికి అవసరమైన ఫైబర్ లభిస్తుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రతిరోజూ దానిమ్మ తినడం వల్ల వాపు, కీళ్ల నొప్పులు, దృఢత్వం తగ్గుతాయి. ఇంకా, దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు ఋతు నొప్పి, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

దానిమ్మలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దానిమ్మలో యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ సమ్మేళనాలు కూడా ఉన్నాయి. ఇవి శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. దానిమ్మలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని, ప్రోస్టేట్, రొమ్ము క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయని అధ్యయనాలు కూడా చూపిస్తున్నాయి.

దానిమ్మ రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తుంది. ఇది శరీరానికి ఆక్సిజన్, పోషకాల సరఫరాను మెరుగుపరుస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇంకా, రక్తహీనతతో బాధపడేవారికి దానిమ్మ మంచి నివారణ. దానిమ్మలోని ఐరన్ కంటెంట్ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది.

దానిమ్మపండును ఎవరు తినకూడదు?

దానిమ్మ రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి, తక్కువ రక్తపోటు ఉన్నవారు దానిమ్మను అతిగా తినకూడదు. దానిమ్మ కొన్ని మందుల ప్రభావాలను మార్చగలదు.

# కింగ్ ఈజ్ బ్యాక్..91 బంతుల్లోనే సెంచరీతో నయా హిస్టరీ

ఇండోర్ వేదికగా న్యూజిలాండ్?తో జరుగుతున్న నిర్ణయాత్మకమైన మూడో వన్డేలో కింగ్ కోహ్లీ మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. కివీస్ నిర్దేశించిన 338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత టాప్ ఆర్డర్ కుప్పకూలిన వేళ, ఒంటరి పోరాటం చేస్తూ కేవలం 91 బంతుల్లోనే అద్భుత సెంచరీ పూర్తి చేశాడు. ఇది ఇంటర్నేషనల్ వన్డేల్లో 54వ సెంచరీ. ఈ క్రమంలో రికీ పాంటింగ్ పేరిట ఉన్న ఒక చారిత్రాత్మక రికార్డును కోహ్లీ సమం చేశాడు.

భారీ లక్ష్య ఛేదనలో టీమిండియా 71 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రోహిత్, గిల్, అయ్యర్, రాహుల్ వెనుదిరగడంతో భారత్ ఓటమి ఖాయమనుకున్న తరుణంలో విరాట్ కోహ్లీ తన అనుభవాన్నంతా రంగరించి పోరాడాడు. యువ ప్లేయర్ నితీష్ రెడ్డి (53)తో కలిసి ఇన్నింగ్స్?ను నిర్మించిన కోహ్లీ, ఆ తర్వాత తనదైన శైలిలో గేర్ మార్చి కివీస్ బౌలర్లను చిత్తు చేశాడు. కేవలం 91 బంతుల్లోనే 8 ఫోర్లు, 2 సిక్సర్లతో తన సెంచరీ మార్కును చేరుకుని అభిమానులను ఉర్రూతలూగించాడు.న్యూజిలాండ్?పై వన్డేల్లో అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు (50ం ఎషీతీవం) చేసిన రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ పేరిట ఉంది. పాంటింగ్ 50 ఇన్నింగ్స్?ల్లో 18 సార్లు ఈ ఘనత సాధించగా, కోహ్లీ నేటి ఇన్నింగ్స్?తో కేవలం 36 ఇన్నింగ్స్?ల్లోనే 18వ సారి 50ం స్కోరును నమోదు చేసి పాంటింగ్ సరసన చేరాడు. మరో ఇన్నింగ్స్?లో గనుక కోహ్లీ హాఫ్ సెంచరీ చేస్తే, ప్రపంచంలోనే కివీస్?పై అత్యధిక 50ం స్కోర్లు చేసిన బ్యాటర్?గా అగ్రస్థానానికి చేరుకుంటాడు.

కోహ్లీకి తోడుగా నితీష్ కుమార్ రెడ్డి బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీ (53) బాది భారత్?ను రేసులో నిలిపాడు. వీరిద్దరి మధ్య 70 పరుగులకు పైగా భాగస్వామ్యం నెలకొనడం మ్యాచ్?కు టర్నింగ్ పాయింట్?గా మారింది. నితీష్ అవుట్ అయిన తర్వాత కూడా కోహ్లీ తగ్గకుండా బౌండరీల వర్షం కురిపించాడు. ప్రస్తుతం టీమిండియాకు హర్షిత్ రాణా సహకారం అందిస్తున్నాడు. భారత్ గెలవాలంటే చివరి ఓవర్లలో భారీ పరుగులు చేయాల్సి ఉంది. కోహ్లీ క్రీజులో ఉండటమే ఇప్పుడు టీమిండియాకు ఉన్న అతిపెద్ద బలం.




## 71 పరుగులకే 4 వికెట్లు ఫటాఫట్..

ఇండోర్ వేదికగా జరుగుతున్న నిర్ణయాత్మకమైన మూడో వన్డేలో టీమిండియా పీకల్లోతు కష్టాల్లో పడింది. కివీస్ నిర్దేశించిన 338 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత టాప్ ఆర్డర్ కుప్పకూలింది. కేవలం 71 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి భారత్ డిఫెన్స్?లో పడింది. ప్రస్తుతం క్రీజులో ఉన్న కింగ్ కోహ్లీపైనే భారత్ ఆశలన్నీ నిలిచి ఉన్నాయి. భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఆశించిన ఆరంభం లభించలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ (11) మరోసారి విఫలమయ్యాడు. నాలుగో ఓవర్లోనే అతనికి లైఫ్ లభించినా, దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే ఇన్-ఫామ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ (23) కూడా కైల్ జామీసన్ బౌలింగ్?లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. గిల్ వెనుదిరగడంతో భారత్ 45 పరుగుల వద్ద రెండో వికెట్ కోల్పోయింది.మధ్యలో వచ్చిన శ్రేయస్ అయ్యర్ (3) కూడా నిరాశపరిచాడు. క్రిస్ క్లార్క్ వేసిన షార్ట్ పిచ్ బంతిని పుల్ చేయబోయి మిడ్-ఆన్ లో క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. అప్పటికే భారత్ కష్టాల్లో ఉండగా, మరో వికెట్ పడటంతో స్కోరు 71/4 కు చేరుకుంది. టాప్ ఆర్డర్ అంతా పెవిలియన్ కు క్యూ కట్టడంతో స్టేడియంలోని అభిమానులు నిశ్శబ్దంగా ఉండిపోయారు. కివీస్ బౌలర్లు ఖచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ తో బౌలింగ్ చేస్తూ భారత బ్యాటర్లను ఊపిరి తీసుకోనీయడం లేదు.ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఇప్పుడు అందరి కళ్లు విరాట్ కోహ్లీపైనే ఉన్నాయి. భారత్ గెలవాలంటే కోహ్లీ మరోసారి తన ఛేజ్ మాస్టర్ ట్యాగ్?ను నిరూపించుకోవాలి. అతనికి తోడుగా మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు ఎంతవరకు సహకరిస్తారన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పిచ్ బ్యాటింగ్?కు అనుకూలిస్తున్నా, వికెట్లు వరుసగా పడటం టీమిండియాను ఒత్తిడిలోకి నెట్టింది. ఒకవేళ కోహ్లీ నిలబడితేనే భారత్ ఈ భారీ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుంది.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com